ఘనం.. ఘటోత్సవం



కుర్మగూడలో ఘటం ఎత్తుకున్న గౌతం పోతరాజు

చంచల్‌గూడ: బోనాల జాతర సందర్భంగా రెండవ రోజు నిర్వహించే మహంకాళి అమ్మవారి ఘట్టం మహోత్సవం సోమవారం సాయంత్రం ప్రారంభమైంది. కుర్మగూడ బస్తీ నుంచి అఖిల్‌యాదవ్, బురుజు మైసమ్మ కమిటీ, మాదన్నపేట నుంచి శివాజీ నవయువక్ సంఘ వారు మహంకాళి అమ్మవారి ఘట్టం ఘనంగా ఊరేగించారు. డప్పు చప్పుళ్ల మధ్య పోతరాజులు చేసిన నత్యాలు ఆకట్టుకున్నాయి. అమ్మవారి ఘటంకు భక్తులు ఒడి బియ్యం నింపి పూజలు నిర్వహించారు.

ఓల్డ్‌మలక్‌పేటలో..

చాదర్‌ఘాట్: ఓల్డ్‌మలక్‌పేట డివిజన్ శ్రీపోచమ్మ దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో అమ్మవారి ఘటాల ఊరేగింపు ఘనంగా సాగింది. సోమవారం ఆలయం నుంచి ప్రారంభమైన ఘటాల ఊరేగింపు ముచ్చిపల్ కాలనీ, పంచశీల లైబ్రరీ, శంకర్‌నగర్, పాపయ్యబస్తీ నుంచి మహంకాళి దేవాలయానికి చేరుకుంది. అనంతరం ఆలయం నుంచి మొదలై పంచశీల మీదుగా జింకలగడ్డ చేరుకొని ఘటం, సారె, గంప నిమజ్జనం నిర్వహించారు. ఘటాల ఊరేగింపులో పోతరాజుల విన్యాసాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రతినిధులు శంకర్ ముదిరాజ్, తులసి సురేష్‌కుమార్, కొమిరెల్లి రాజశేఖర్‌రెడ్డి, ముప్పిడి శ్రీనివాసులు, చౌకి రవికుమార్, నరేందర్, వెంకటేష్, టిన్నుసింగ్ పాల్గొన్నారు.



ఘటాల ఊరేగింపులో పోతరాజుల విన్యాసాలు



మాదన్నపేటలో..



పూలతోటలో భవిష్యవాణి చెబుతున్న వైష్ణవి

సహారా స్టేట్స్ కాలనీలో..



సహారాస్టేట్స్‌కాలనీలోని పలహార బండి ఊరేగింపులో ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

మన్సూరాబాద్: డివిజన్ పరిధి సహారా స్టేట్స్ కాలనీలో ఆదివారం రాత్రి కాలనీ నుంచి మన్సూరాబాద్ పోచమ్మ దేవాలయం వరకు పలహార బండి ఊరేగింపు ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో జక్కిడి రఘువీర్‌రెడ్డి, కంచర్ల రాకేష్ రెడ్డి, సయ్యద్‌జానీ, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.



చంపాపేటలో పలహారబండి ఊరేగింపులో పాల్గొన్న మిద్దెల జితేందర్



సాయినగర్‌లో.. పూజల్లో పాల్గొన్న మాధవీలత



ఘట్టాల ఊరేగింపులో పోతురాజులతో టీపీసీసీ ప్రధానకార్యదర్శి చేకోలేకర్ శ్రీనివాస్

తొట్టెల ఊరేగింపు..

మలక్‌పేట: మూసారంబాగ్ డివిజన్‌లో సోమవారం అమ్మవారికి తొట్టెల, ఫలహార బండ్ల ఊరేగింపు వైభవంగా నిర్వహించారు. డప్పుల చప్పుళ్లు, శివసత్తులు, పోతరాజు విన్యాసాలతో ఆలయ నిర్వాహకులు తొట్టెల ఊరేగింపుగా తీసుకొచ్చి అమ్మవారికి సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. సాయినగర్ పోచమ్మ దేవాలయంలో ఆదివారం రాత్రి బీజేపీ నేత మాధవీలత, కాంగ్రెస్ మాజీ ప్రధాన కార్యదర్శి చేకోలేకర్ శ్రీనివాస్ పోచమ్మ తల్లి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో నిర్వాహకులు బండి అనిల్‌కుమార్, అమిత్, రాజేష్, రవీందర్, సభ్యులు పాల్గొన్నారు.

పలహార బండ్ల ఊరేగింపు

నాగోలు: బోనాల పండుగ సందర్భంగా ఆదివారం రాత్రి నిర్వహించిన పలహార బండి ఊరేగింపులో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఉప్పల శ్రీనివాస్‌గుప్త పాల్గొని పలు దేవాలయాల్లో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కొత్తపేట డివిజన్‌లో నిర్వహించిన అమ్మవారి పలహార బండి ఊరేగింపులో కొత్తపేట కార్పొరేటర్ నాయికోటి పవన్‌కుమార్ పాల్గొన్నారు..



పలహార బండి ఊరేగింపులో పాల్గొన్న కార్పొరేటర్ పవన్‌కుమార్

నా భక్తులను కాపాడుకుంటా..

సైదాబాద్: నా భక్తులను ఆపదల బారి నుంచి తప్పించి వారిని ఆదుకుంటానని భవిష్యవాణిలో దేవణమ్మ తెలిపారు. సైదాబాద్ డివిజన్ కరణ్‌బాగ్‌లోని శ్రీమల్లికార్జున స్వామి దేవాలయంలో ఉప ఆలయమైన రేణుక ఎల్లమ్మ మహంకాళి పోచమ్మ అమ్మవార్ల దేవాలయంలో బోనాల వేడుకలు ఘనంగా నిర్వహించారు. సోమవారం అమ్మవారి ఆలయంలో నిర్వహించిన రంగం కార్యక్రమంలో దేవనగర్ దేవణమ్మ కుండపై నిల్చొని భవిష్యవాణి వినిపించారు. ఈ యేడు వర్షాలు సమృద్ధిగా కురిసి ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో అర్చకురాలు ఎం.అనురాధ, ఎం.మధుసూదన్ పాల్గొన్నారు.



భవిష్యవాణి చెబుతున్న దేవణమ్మ



సైదాబాద్‌లో శ్రద్ధాబాద్ మార్కెట్ అసోషియేషన్ ఆధ్వర్యంలో అమ్మవారి ఘటాల ఊరేగింపు

శ్రద్ధాబాద్ మార్కెట్ అసోషియేషన్ ఆధ్వర్యంలో..

సైదాబాద్: అత్యంత ఘనంగా నిర్వహించుకునే మన వేడుకలు దేశ చరిత్రను, వైభవాన్ని జ్ఞప్తికి తీసుకొచ్చి మనలో స్వాభిమానాన్ని పెంచుతాయని శ్రద్ధాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ సుభాష్‌చందర్జీ అన్నారు. శ్రద్ధాబాద్ మార్కెట్ అసోషియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 47వ మహంకాళి జాతర మహోత్సవాల్లో భాగంగా సోమవారం అమ్మవారి ఘటాల ఊరేగింపు అంగరంగ వైభవంగా నిర్వహించారు.



ఊరేగింపులో అలరించిన పోతరాజుల విన్యాసాలు



ఊరేగింపులో పాల్గొన్న శ్రద్ధాబాద్ మార్కెట్ అసోషియేషన్ ప్రతినిధులు

కూరగాయల ధరలు

దిల్‌సుఖ్‌నగర్: సరూర్‌నగర్/వనస్థలిపురం రైతు బజార్‌లలో కూరగాయల ధరల వివరాలు టమాటా రూ.35, వంకాయ రూ.18, బెండ రూ.45, పచ్చిమిర్చి రూ.65, కాకరకాయ రూ.20, బీరకాయ రూ.23, కాలిఫ్లవర్ రూ.21, క్యాబేజీ రూ.18, క్యారెట్ రూ.37, దొండ రూ.19, ఆలుగడ్డ రూ.23, ఉల్లిగడ్డ రూ.22, గోకరకాయ రూ.35, దోసకాయ రూ.15, సొరకాయ రూ.11, పొట్లకాయ రూ.18, అరటికాయ రూ.10, చిక్కుడుకాయ రూ.55, చామగడ్డ రూ.25, మునగ రూ.23, కందగడ్డ రూ.35, బీట్‌రూట్ రూ.28, కీర రూ.28, బీన్స్ రూ.45, క్యాప్సికమ్ రూ.65. ఈ ధరలు మంగళవారం ఉదయం 9 గంటల వరకు వర్తిస్తాయి.

అన్నదానం

ఎల్‌బీనగర్: మథర్ థెరిస్సా చారిటబుల్ సొసైటీ ఆధ్వర్యంలో సోమవారం వనస్థలిపురంలోని రెడీ టూ సర్వ్ ఫౌండేషన్‌లో అన్నదానంతో పాటు పండ్ల పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో చేవూరి శంకర్, చేవూరి సునీత, సింధు, భూతం వెంకటమ్మ, సందీప్, అరుణ్, ప్రకాష్ పాల్గొన్నారు.

రోడ్డు భద్రతపై అవగాహన



చైతన్యపురి: ట్రాఫిక్ నిబంధనలు పాటించి వాహనాలు నడిపితే ప్రమాదాలను నివారించవచ్చని గ్రేటర్ హైదరాబాద్ ఈడీ రాజశేఖర్ అన్నారు. సోమవారం దిల్‌సుఖ్‌నగర్ సిటీ డిపోలో రోడ్డు భద్రతపై ఆర్టీసీ డ్రైవర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించి సురక్షితమైన డ్రైవింగ్ పద్ధతులను వివరించారు. ప్రమాదాలను తగ్గించటం, సురక్షితమైన డ్రైవింగ్ పట్ల శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఎం సుధా పరిమళ డిప్యూటీ ఆర్‌ఎంలు మాధవి, బాబునాయక్, దిల్‌సుఖ్‌నగర్ డీఎం సమత, ఎంఎఫ్ వెంకటేష్, ఏఎం పావని, పాల్గొన్నారు.

విద్యా సంస్థల బంద్‌ను విజయవంతం చేయాలి

నాగోలు: వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా మంగళవారం నిర్వహించే విద్యాసంస్థల బంద్ జయప్రదం చేయాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) సరూర్‌నగర్ మండల అధ్యక్ష కార్యదర్శులు భారత బాతరాజు భవాని, వినోద్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని, పెండింగ్‌లో ఉన్న రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాల, కళాశాలల్లో మౌలిక వసతులు కల్పించాలని, శిథిలావస్థకు చేరిన భవనాలను తొలగించి నూతన భవనాలను నిర్మించాలని కోరారు.

జయరాజ్‌కు దాశరథి ప్రజా సాహిత్య పురస్కారం



పురస్కారం అందుకుంటున్న జయరాజ్

వనస్థలిపురం: దాశరథి సాహిత్యం మనలో ఎప్పుడు చైతన్యం నింపుతూనే ఉంటుందని, ప్రజల కోసం సాహిత్యాన్ని అందించిన గొప్ప వ్యక్తి దాశరథి కృష్ణమాచార్య అని ఆచార్య మాడభూషి శ్రీధర్ అన్నారు. మాభూమి సాహితి సాంస్కృతిక చైతన్య వేదిక ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి చింతలకుంట వాసవి శ్రీ నిలయం బాంక్వెట్ హాల్లో నిర్వహించిన దాశరథి కృష్ణమాచార్య జయంతి వేడుకలకు ఆయన హాజరై కవి జయరాజ్‌కు డా.దాశరథి ప్రజా సాహిత్య పురస్కారం అందజేశారు. ఈ కార్యక్రమంలో సంగీత దర్శకులు బల్లేపల్లి మోహన్, దాశరథి తనయుడు లక్ష్మణ్, హైదరాబాద్ జిల్లా అదనపు జడ్జి మురళీమోహన్, మాభూమి సమన్వయకర్త గొర్రెపాటి నరసింహప్రసాద్, నాగిరెడ్డి, ఉదయ్‌శంకర్, రఘునందన్, కేశవరావు, మూర్తి, శరణ్య, సరస్వతి, అలివేలుమంగ, భవానీ, వనజా పాల్గొన్నారు.

27న పలహార బండ్ల ఊరేగింపు

చంపాపేట: శ్రావణమాస బోనాలు ప్రశాంత వాతావరణంలో భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని ఎల్‌బీనగర్ వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు ఎడ్ల వాసుదేవరెడ్డి అన్నారు. ఈ నెల 27న కర్మన్‌ఘాట్ చౌరస్తాలోని నల్ల పోచమ్మ అమ్మవారి శ్రావణమాస బోనాల సందర్భంగా బజరంగదళ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి పలహారాల బండి ఊరేగింపు కార్యక్రమాల బ్రోచర్‌ను సోమవారం ఆయన చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈసందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు చేగోని నరేందర్‌గౌడ్ మాట్లాడుతూ.. ఈ నెల 27 సాయంత్రం నాలుగు గంటలకు కర్మన్‌ఘాట్‌లోని కేకే ఎన్‌క్లేవ్ నుంచి క్రాంతినగర్, జ్యోతినగర్ కాలనీల నుంచి క్రాంతిక్లబ్ ఆవరణలోని నల్ల పోచమ్మ అమ్మవారి ఆలయం వరకు పోతరాజుల విన్యాసాలు, శివసత్తులు, భక్తులతో కలిసి పలహార బండ్ల ఊరేగింపు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పవన్, బింటురెడ్డి, కార్తీక్, రమేష్, రఘుగౌడ్ పాల్గొన్నారు.



బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న ఎడ్ల వాసుదేవరెడ్డి

గుంతలు ఇలా.. ఇళ్లకు వెళ్లేదెలా?



అధికారులు, ప్రజా ప్రతినిధుల నిర్లక్ష్యంతో అంతర్గత రహదారులు గుంతలమయంగా మారుతున్నాయి. ఇటీవల కురిసిన వర్షాలకు మలక్‌పేట్ జోన్ పరిధిలోని చాలా రోడ్లు ధ్వంసమై ప్రమాదకరంగా మారాయి. ఎక్కడ చూసిన వరద కోతకు గురైన గుంతలమయంగా మారాయి. రహదారులపై గుంతలు ఏర్పడటంతో అందులో నీరు చేరి ప్రమాదాలు జరుగుతున్నాయని అధికారులు, ప్రజాప్రతినిధులతో మొర పెట్టుకున్నా పట్టించుకోవడం లేదనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఎన్‌టీఆర్‌నగర్ నుంచి అల్కాపురి రేణుకా ఎల్లమ్మ గుడి వద్ద భారీగా గుంతలు ఏర్పడటంతో కనీసం అడుగు పెట్టలేని దుస్థితి ఏర్పడిందని ఉన్నతాధికారులు స్పందించి రహదారులపై ఏర్పడిన గుంతలను పూడ్చాలని కోరుతున్నారు.

-దిల్‌సుఖ్‌నగర్

అభిమానుల కోసం ఆగిన 'బండి'



కేంద్రమంత్రి బండి సంజయ్‌తో అభిమానులు

చంచల్‌గూడ: ఆదివారం బోనాల సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ పాతబస్తీలో పర్యటిస్తున్నట్లు తెలుసుకున్న ఆయన అభిమానులు కలిసేందుకు దారి పక్కన వేచి చూస్తున్నారు. కాన్వాయ్‌లో వెళ్తున్న కేంద్ర మంత్రి దూరం నుంచి మహిళలను చూసి కాన్వాయ్ ఆపగా మహిళల ఆయనకు బొట్టు పెట్టి శాలువాతో సత్కరించారు. అభిమానులను, కార్యకర్తలతో బండి స్పందించిన తీరుపై సోషల్ మీడియాలో ప్రసంశలు వస్తున్నాయి.

అర్హులందరికీ రేషన్ కార్డులు ఇవ్వాలి



హస్తినాపురం: అర్హులైన పేదప్రజలందరికీ రేషన్ కార్డులు ఇవ్వాలని హస్తినాపురం డివిజన్ బీజేపి పార్టీ అధ్యక్షుడు ఎరుకల మల్లేష్‌గౌడ్ అన్నారు. సోమవారం హస్తినాపురం డివిజన్ పరిధిలోని నందనవనం బస్తీలో ఇంటింటికి తిరిగి రేషన్‌కార్డు లేని కుటుంబాలను గుర్తించి వారికి మీసేవ కేంద్రాల్లో దరఖాస్తు చేయించారు. ఈ సందర్భంగా మల్లేశ్‌గౌడ్ మాట్లాడుతూ.. నందనవనం బస్తీలో వందలాది కుటుంబాలు రేషన్‌కార్డు లేక ప్రభుత్వ పథకాలు పొందలేకపోతున్నారని వారికి రేషన్ కార్డులు ఇప్పించేందుకు తాము కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాజుగౌడ్, వెంకటేశ్‌గౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, చంద్రకాంత్, సత్యనారాయణ యాదవ్, బాలరాజు, బాలకృష్ణ పాల్గొన్నారు.

ఆదర్శ డివిజన్‌గా తీర్చుదిద్దుతా



లింగోజిగూడ: లింగోజిగూడను ఆదర్శంగా తీర్చిదిద్దుతానని కార్పొరేటర్ దర్పల్లి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. డివిజన్ పరిధిలో ధర్మపురి కాలనీలో రూ.15 లక్షలతో ఏర్పాటు చేసిన సీసీ రోడ్డును సోమవారం ఆయన కాలనీవాసులతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. కాలనీలలో ఏళ్ల తరబడి వేధిస్తున్న వరద ముంపు సమస్యలు పరిష్కరించడం సంతోషంగా ఉందన్నారు. కాలనీల్లో వంద శాతం రోడ్లను ఏర్పాటు చేశామని, ఇతర సమస్యలను కూడా త్వరలో పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాజు, రామ, మూర్తి, సూర్యానారాయణ, శంకర్, స్వర్ణలత, సురేష్, జగన్ మోహన్, వెంకటేష్, నాయకులుప్రవీణ్‌రెడ్డి, అమీర్, మహేష్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ తీరు నచ్చక బీఆర్‌ఎస్‌లో చేరిక



కేటీఆర్ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరిన ఓరుగంటి వెంకటేశంగౌడ్

చంపాపేట: రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ పాలకుల ప్రజావ్యతిరేక విధానాలు, ఒంటెద్దు పోకడలు నచ్చక తాను మళ్లీ బీఆర్‌ఎస్‌లో చేరినట్లు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి, బీసీ సంఘాల రాష్ట్ర జేఏసీ చైర్మన్ ఒరుగంటి వెంకటేశంగౌడ్ స్పష్టం చేశారు. సోమవారం ఆయన ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్ పార్టీ వర్కింగ్ అధ్యక్షుడు కేటీఆర్‌ను కలిసి బీఆర్‌ఎస్‌లో చేరారు. అనంతరం ఓరుగంటి మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో కేవలం ఒక వర్గానికి చెందిన వారికి, పెట్టుబడులు పెట్టేవారికి మాత్రమే ఉన్నత అవకాశాలు దక్కుతున్నాయని పేద, బలహీన వర్గాలవారికి, రాష్ట్ర సాధనకోసం ఉద్యమం సాగించిన వారికి మాత్రం స్థానం దక్కడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీలు అమలు చేస్తారనే ఉద్దేశంతో తాను కాంగ్రెస్‌లో చేరానని ఆ హామీలన్ని నీటిమీద రాతల్లా మారాయన్నారు. త్వరలో పెద్ద ఎత్తున బీసీ సంఘాల నేతలతో కలిసి కాంగ్రెస్ హామీలు అమలు చేసే వరకరు ఆందోళనలు చేపడుతామన్నారు.

మౌలిక వసతుల కల్పనకు కృషి

ఎల్‌బీనగర్: డివిజన్ పరిధిలోని ప్రతి కాలనీలో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తానని బీఎన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి అన్నారు. డివిజన్ పరిధిలోని శ్రీ రామనగర్ కాలనీలో సోమవారం ఆయన పర్యటించారు. కాలనీలో రూ.27లక్షలతో చేపట్టిన అభివృద్ధి పనులపై కార్పొరేటర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.కాలనీలో ఇంక కొంత మేర రోడ్డు రోడ్డు నిర్మాణం చేపట్టాలని, కాలనీలో నూతన విద్యుత్ స్తంభాలు, వీధి దీపాలు ఏర్పాటు చేయాలని కోరారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ.. తన దృష్టికి వచ్చిన ప్రతి సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో రవీందర్‌రెడ్డి, దామోదర్‌రెడ్డి, రవీందర్, ఉపేందర్‌రెడ్డి, నాగమణి పాల్గొన్నారు.



శ్రీరామనగర్‌లో పర్యటిస్తున్న లచ్చిరెడ్డి

నడి రోడ్డులో ఇలా..

రహదారులు, రోడ్లపై ఉన్న మ్యాన్‌హోళ్లకు మూతలు లేక ప్రమాదకరంగా మారుతున్నాయి. ఆర్‌కేపురం డివిజన్ యాదవనగర్‌లో రోడ్డు మధ్యలో ఉన్న మ్యాన్‌హోల్ మూత ధ్వంసమై ప్రమాదకరంగా మారింది. రోజుల తరబడి అలాగే ఉండటంతో స్థానికులే కర్రలను అడ్డుపెట్టారు. సంబంధిత అధికారులు స్పందింమ్యాన్‌హోల్‌కు మరమ్మతు చేయాలని కోరుతున్నారు.

– దిల్‌సుఖ్‌నగర్



పూర్వ విద్యార్థుల కలయిక

లింగోజిగూడ: నల్గొండ జిల్లా డిండి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1988–89లో 10వ తరగతి చదివిన విద్యార్థులు కర్మన్‌ఘాట్‌లోని ఎస్ కన్వేన్స్‌లో కలుసుకున్నారు.36 సంవత్సరాల తర్వాత అందరూ ఒకే చోట కలుసుకుని చిన్నప్పటి జ్ఞాపలకాలను గుర్తు చేసుకున్నారు. ప్రతి ఏదాది పేద విద్యార్థులకు చేయూతనివ్వాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎలకుర్తి మల్లేష్, వీరబొమ్మ రాంమోహన్, క్రాంతి కూమార్, బిక్కుమాండ్ల పరమేశ్వర్, అలంపల్లి శ్రీనివాసులు, కాసం శ్రీను, మన్సూర్, శ్రీనివాస్‌రెడ్డి, చంద్రమౌళి, రమేష్, సుల్తాన్, మజాహిద్‌ఖాన్, నారయ్య, బాలయ్య, పద్మరేఖ, అనురాధ, ఉమాదేవి, అరుణ్, జ్యోతి, విజయలక్ష్మీ, రాణమ్మ పాల్గొన్నారు.

